


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 122 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 12-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి

### నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి

యువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది.

ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి.



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు... నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని మిగతా 2లో

## జగన్ భార్య భారతీరెడ్డి క్షమాపణ చెప్పాలి




అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండించిన షర్మిల

సజ్జల ఒక మూరు?డిలా మాట్లాడారని తీవ్ర విమర్శ

సొంత చెల్లికే జగన్ ప్రభుత్వంలో గౌరవం లేదంటూ వ్యాఖ్య

సాక్షిలో చర్చలు దారుణంగా ఉంటున్నాయని వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మహిళలను మిగతా 2లో

## 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ

### ఐదేళ్లలో ఒక ఏడాది గడిచిపోయింది

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలు


ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శ

మరో నాలుగేళ్ల తర్వాత అన్నింటికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరణ



సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. మిగతా 2లో

## బనకచర్లను కట్టనివ్వం



- పదేళ్ల కాలంలో కేసీఆర్ అక్రమాలు ఎన్నో
- ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ను ఎట్టిపరిస్థితుల్లోనూ కట్టనివ్వమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ను ఎట్టిపరిస్థితుల్లోనూ కట్టనివ్వమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.గోదావరిపై పోలవరం-బనకచర్ల మిగతా 2లో

## 'కాళేశ్వరం' మరో దేశంలో నిర్మించి ఉంటే చరిత్రలో నిలచిపోయేది

### ఇక్కడ భయపడే వారెవరూ లేరు..

### కేసీఆర్‌ను బద్నాం చేయాలని బీజేపీ-కాంగ్రెస్ కుట్రలు

కాళేశ్వరంపై కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి అజెండా

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని కేటీఆర్ స్పష్టీకరణ


ప్రాజెక్టులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, దాచాల్సింది ఏమీ లేదని వెల్లడి

కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదన్న కేటీఆర్

ప్రధాని మోదీ మెప్పు కోసమే రేవంత్ రెడ్డి మీడియా మేనేజ్‌మెంట్ చేస్తున్నారని విమర్శ

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమైంది.

ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేవలం కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే లక్ష్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.



కాళేశ్వరం విషయంలో దాచిపెట్టాల్సింది ఏమీ లేదని, అయినప్పటికీ అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కమిషన్ ముందు మాజీ మంత్రి హరీశ్ రావు అన్ని అంశాలను కూలంకషంగా వివరించారని, ఇక కేసీఆర్ కొత్తగా చెప్పడానికి ఏమీ ఉండదని కేటీఆర్ తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమైంది. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేవలం కేసీఆర్‌ను మిగతా 2లో

## వికసిత భారత్ సాధించడంలో జియోసైన్సెస్ పాత్ర కీలకం




- ఖనిజ అన్వేషణలో శాస్త్ర, సుస్థిరత, సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషించే కొత్త శకంలోకి భారత్ ప్రవేశిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.
- వాతావరణ మార్పులు, పట్టణీకరణ, విపత్తుల నివారణ వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి వినూత్న సాధనాలను అందించడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాలను సాధించడంలో భూభౌతికశాస్త్రం పాత్ర కీలకమని వెల్లడించారు. మిగతా 2లో

## శుభాంషు శుక్లా అంతరిక్ష యాత్ర వాయిదా



యాక్సియమ్ స్పేస్ సంస్థ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని కి చేపట్టిన నాలుగో మానవ సహిత అంతరిక్ష యాత్ర వాయిదా పడింది.

యాక్సియమ్ స్పేస్ సంస్థ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని కి చేపట్టిన నాలుగో మానవ సహిత అంతరిక్ష యాత్ర వాయిదా పడింది. ఈ నెల 10న సాయంత్రం 5.52 గంటలకు మిగతా 2లో

## ఇద్దరూ సర్దుకుపోవాలని, దేశానికి మంచిది

ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య తీవ్రతరమవుతున్న మాటల యుద్ధం

జగడంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆందోళన

అధ్యక్షుడిపై దాడి చేసి మస్క్ తప్పు చేశారన్న వాన్స్




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మధ్య రాజుకున్న బహిరంగ వివాదం మరింత ముదురుతోంది. ఈ ఇద్దరు ప్రముఖుల మధ్య తలెత్తిన విభేదాలపై మిగతా 2లో

## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత పెరుగుదల

మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో దాడి



ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న సంఘర్షణలో రష్యా దాడుల తీవ్రతను పెంచింది. తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రతిగా మాస్కో కఠినంగా స్పందిస్తోంది. మిగతా 2లో

## డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఈ వివాదం




- తన వ్యాఖ్యలపై కృష్ణంరాజు క్షమాపణలు చెప్పారు
- సాక్షి టీవీ, వైఎస్సార్‌సీపీ కూడా ఈ వ్యాఖ్యలను ఖండించాయి
- ఒక పథకం ప్రకారం కృత్రిమ ఆందోళనలు
- చంద్రబాబు మార్గదర్శకత్వంలోనే వైఎస్సార్‌సీపీపై దుష్ప్రచారం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం

అమరావతి: సాక్షిటీవీ డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై ఒక పథకం ప్రకారం మిగతా 2లో

## నేరం చేయాలంటే.. భయపడాలి

ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు

నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం

వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా

ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆడబిడ్డలపై జరిగిన రెండు ఘటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేశారు.

అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై సీఎం సమీక్షించారు.

రెండు ఘటనలపై డీజీపీ సహా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి దర్యాప్తు అం శాలను వివరించారు.

అనంతపురం ఘటనలో తన్మయి అనే యువతి తెలిసిన వ్యక్తి చేతిలో హత్యకు గురికాగా.. ఏడుగురాళ్లపల్లిలో బాలికపై కొద్దిమంది చాలా కాలంగా అత్యాచారానికి పాల్పడడం దారుణమని అన్నారు.

మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు.

నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు.


### ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

### స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం

### 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆడబిడ్డలపై జరిగిన రెండు ఘటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేశారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, మిగతా 2లో

ఈ రెండు ఘటనలే కాకుండా మహిళలపై అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని అన్నారు.



## సజ్జలపై ఉపసభాపతి రఘురామ ఫిర్యాదు



- వైసీపీ నేత, ఆ పార్టీ అధినేతకు సన్నిహితుడు అయిన సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని కోరుతూ శాసన సభ ఉప సభాపతి రఘురామకృష్ణమరాజు డీజీపీకి ఓ లేఖ రాశారు.
- భవిష్యత్ లో ఇలాంటి అవమానకర భాష ఎవరూ వాడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
- సజ్జల వ్యాఖ్యలకు తన లేఖను ఉప సభాపతి జత చేశారు. మిగతా 2లో

అఖండ భూమి

గురువారం 12-06-2025

# సంపన్నులు పీ-4లో భాగస్వాములై, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి

విద్యార్థులతో పాటు పేదలకు చేయూతనివ్వడంపై ధనవంతులు దృష్టి సారించాలి

ఒయాసిస్ వెల్ఫేర్ ఆసోసియేషన్ సభ్యులు పీ-4లో పాలుపంచుకోవాలి





**చిలకలూరిపేట జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్థికంగా ఉన్నతస్థానాల్లో ఉన్న వారందరూ, తమ సంపాదనతో ఎలాంటి ఆదరువు లేని పేదల్ని ఆదుకోవాలని, అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ-4కు సార్థకత చేకూరుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్తిపాటి బుధవారం నగదు బహుమతులు అందచేశారు. పట్టణంలోని పండరీపురంలో కే.జే హాస్పిటల్లో మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ ఆధ్వర్యంలో, ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజింగ్ సభ్యులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి, నిర్వాహకులు... విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించే దాతలు... పేదల జీవితాలపై కూడా దృష్టిపెట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ-4లో భాగస్వాములై సమాజానికి మేలు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. డబ్బు.. పలుకుబడి ఉన్నవారు పేదల ఉన్నతికి పాలుపడితే, సమాజం త్వరితగతిన వృద్ధి చెందుతుందని, తద్వారా వారు పరోక్షంగా రాష్ట్రాభివృద్ధికి పాటుపడినట్టేనని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మంత్రి లోకేశ్ చేపట్టిన షైనింగ్ స్టార్స్ ప్రోగ్రామ్ లో భాగంగా పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం సంతోషంగా ఉందని ప్రత్తిపాటి చెప్పారు. చిన్నవయసు నుంచే విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం ప్రయత్నించాలని, సరైన ప్రణాళిక, మంచి ఆలోచనతో, నిష్ణాతులైన గురువుల మార్గదర్శకత్వంలో తాము అనుకున్నది సాధించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో 21 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున లక్షా5వేల నగదును ప్రత్తిపాటి అందించారు. ఒయాసిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను పేరుపేరునా అభినందించిన ప్రత్తిపాటి. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించాలని వారికి సూచించారు.



కార్యక్రమంలో కారుమంచి శివరావు, కరణం విజయ లక్ష్మీ, మారెళ్ళ ఇందిరా, ఒయాసిస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన జగన్...









వారికి మేలుచేశాననడం పచ్చి అబద్ధం : మాజీమంత్రి ప్రత్తిపాటి

అన్నదాతలకు పంటల బీమా సొమ్ము ఎగ్గొట్టడమేనా జగన్ వారికి అందించిన స్వర్ణయుగం...

తాను బకాయిపెట్టిన ధాన్యం బకాయిలు కూటమిప్రభుత్వం చెల్లించిందనే వాస్తవాన్ని జగన్ విస్మరిస్తే ఎలా?

గంగన్నపాలెంలో రైతులతో కలిసి ఏరువాకలో పాల్గొన్న ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** తన పాలనలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన జగన్... నేడు రైతులకు మేలుచేశానని చెప్పడం సిగ్గుచేటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పంటలబీమా సొమ్ము ఎగ్గొట్టిన వ్యక్తి, నేడు తన పాలన రైతులకు స్వర్ణయుగమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. చిలకలూరిపేట మండలంలోని గంగన్నపాలెంలో ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, రైతులతో కలిసి దుక్కిదున్ని ట్రాక్టర్ నడిపారు. అనంతరం గ్రామంలో రూ.8లక్షల వ్యయంతో కొత్తగా వేసిన సీసీరోడ్లు, డ్రైన్లను ప్రారంభించి, స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో జగన్ రాజకీయప్రసంగాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నించాడని ప్రత్తిపాటి తెలిపారు. పొలాల్లో ఆరబెట్టిన పొగాకు బేళ్లను జగన్ అనుచరులు పొడిపొడిగా తొక్కి నేలపాలు చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించారని, ఆ నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారో జగన్ చెప్పాలన్నారు. పోలవరం సహా అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేసిన జగన్ తన పాలనలో రైతుల్ని ఎన్నో ఇబ్బందులు పెట్టాడన్నారు. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టించకుండా, వరదకు అవి కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలుతీసిన వ్యక్తి, నేడు తాను అంతా మంచి చేశానని చెప్పుకోవడం పచ్చి బూటకం కాదా అని ప్రత్తిపాటి నిలదీశారు.

**వంకాయలపాడులో సీసీరోడ్లు.. డ్రైనేజ్ ల ప్రారంభం**

గంగన్నపాలెంలో ఏరువాక కార్యక్రమం అనంతరం ప్రత్తిపాటి యడ్లపాడు మండలం వంకాయలపాడులో రూ.16 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లను ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో గ్రామాభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. గ్రామాభివృద్ధి విషయంలో గ్రామస్తులంతా ఒకేతాటిపై ఉండాలని, పార్టీలు.. కుల, మతాలనే అభిప్రాయాలను పక్కనపెట్టాలని ప్రత్తిపాటి వారికి సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, వీర రెడ్డి, చందు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గట్టినేని రమేష్, శంకరరావు, పోపురి వెంకయ్య, గట్టినేని విజయ్ సాయి, ఎంపీడీవో లు, అధికారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియన మృతదేహానికి అంతక్రియలు.



**జి.మాడుగుల జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మండలంలో బిక్షాటన చేసుకుంటూ జీవించే ఒకరు మృతి చెందారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల మండలం సోలభం గ్రామ శివారులోని రేవుగడ్డ సమీపంలోని రోడ్డుపై గుర్తుతెలియని మతిస్థిమితం లేని భిక్షాటన జీవి మృత దేహం ను స్థానికులు కనిపించగా, స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా అతన్ని పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు వైద్యులు అతను అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. ఈ విషాదకర పరిస్థితిలో సోలభం పంచాయతీ ప్రెసిడెంట్ ఐ .హనుమంతరావు తన మానవీయత చూపుతూ, దహన కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఇలాంటి సమయాల్లో బాధితులకు అండగా నిలిచే ఆయన సేవా దృక్పథం ప్రశంసనీయం. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరెన్నో మానవీయ సేవలలో ఆయన ముందుండాలని ఆకాంక్షిస్తూ, ఆయనతో పాటు ఆయన భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులందరికీ శుభం కలగాలని, దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

## విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

ముందస్తుగానే విద్యాకిట్లు పంపిణీ - ఇంటింటికీ బడిబాట బీ యంఇఓలు





**యర్రగొండపాలెం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** వేసవి సెలవుల అనంతరం రేపు పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపధ్యంలో ప్రభుత్వ ఆదేశాలననుసరించి మండలంలోని పాఠశాలలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర కిట్లు వివిధ వాహనాల ద్వారా పంపిణీ చేసినట్లు యంఇఓలు ఆంజనేయులు , మల్లూ నాయక్ లు తెలిపారు. ఇప్పటికీ దాదాపు 80% పాఠశాలలకు పంపిణీ జరిగిందనీ , పుస్తకాలు , నోట్ బుక్స్ ,యూనిఫామ్ , తదితర వస్తువులు పంపిణీ చేసినట్లు యంఇఓలు తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులను చేర్చుటకోసం నూతనంగా చేరిన యంపిపియస్ బిసి ప్రధానోపాధ్యాయులు నందగోపాల్ తో కలిసి యంఇఓ ఆంజనేయులు ఇంటింటికి బడిబాట నిర్వహించారు. యంఇఓ ఆంజనేయులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకత , ప్రభుత్వం పాఠశాలలల విద్యార్థులకు అందించే పథకాలు వివరించారు. సన్న బియ్యం తో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు %ఎవశీ% తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలు ప్రశాంతతకు మారు పేరనీ , యూనిఫామ్ , బూట్లతో పిల్లలను అందంగా తయారు చేసి పాఠశాలలకు పంపించాలనీ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో యంఇఓ వెంట ప్రధానోపాధ్యాయులు నందగోపాల్ , ఉపాధ్యాయురాలు మహేశ్వరి , అంగన్వాడీ టీచర్ల శంషాద్, తిరిపాలమ్మ,సిఆర్ యంటీ లు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగ ఒక సాధనం



**కాట్రేనికోన జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పటవల హై స్కూల్ గ్రౌండ్ లో మోడీ వారి 11 సంవత్సరాలు సుపరిపాలన యోగ దినోత్సవం సందర్భంగా ఈ కార్యశాల మండల కో కన్వీనర్ యనమంద్ర విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమమునకు అసెంబ్లీ కన్వీనర్ గొలకోటి వెంకటరెడ్డి ఈ కార్యశ్యాల జిల్లా కన్వీనర్ గనిశెట్టి వెంకటేశ్వరరావు జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ పర్యావరణ జిల్లా కో- కన్వీనర్ చెక్క అజయ్ వర్మ జిల్లా కార్యదర్శి అల్లాడి మరియమ్మ కొప్పిశెట్టి అనంతలక్ష్మి మహాలక్ష్మి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మట్టా సూరిబాబు శీలం కృష్ణ మరియు గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సూర్య నమస్కారాలు ఆసనాలు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## కుళాయి ద్వారా త్రాగునీరు ఇప్పించరా



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల 11వ వార్డు అంబేద్కర్ స్టాచ్యూర్ సమీపంలో గల కాలనీలో గత వారం రోజులుగా గ్రామపంచాయతీ కుళాయిల ద్వారా వచ్చే త్రాగునీరు రాక ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు . ఎక్కడ నివసిస్తున్న ప్రజలు రోజువారి కూలి పని చేసుకుని అంతంతమాత్రంగా ఉన్న వ్యక్తులు మాత్రమే అయితే త్రాగునీరుకి ఇబ్బంది గురవుతున్న ఇటు గ్రామపంచాయతీ అధికారులు గానీ ఎవరో పట్టించుకోవడం గమనాదం గత నెల రోజులుగా మా కాలనీ పరిసర ప్రాంతాల్లో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ జ్వరాలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే అయినను మమ్ములను ఇటు పంచాయతీ అధికారులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకోలేదు దిక్కుతోసన పరిస్థితిలో వంట వండుకోవడానికి నీళ్లు లేక త్రాగడానికి నీళ్లు లేక మా వీధిలో ఎప్పుడో పురాతనమైనటువంటి నేలబావి నుంచి నీళ్లు శుభ్రం చేసుకొని ఆ నీరుని తాగవలసిన పరిస్థితి ఏర్పడింది కాబట్టి పేదలమైన మమ్ములను గ్రామపంచాయతీ అధికారులు ప్రభుత్వ అధికారులు త్రాగునీరు సౌకర్యం కల్పించాలని గ్రామ కాలనీవాసులు వాపోతున్నారు

## సీడీపీఓ బాల చంద్ర మణి దేవి బాధ్యతలు స్వీకరణ.



**జి.మాడుగుల జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలం సిడిపిఓగా బాలా చంద్ర మణి దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఈమె హుకుంపేట మండలం సీడీపీఓ గా పనిచేసి, ఇక్కడకు బదిలీ పై వచ్చారు. గతంలో ఈమె ఇక్కడ ఇంచార్జ్ సీడీపీఓ గా పనిచేసిన అనుభవం ఉంది. అందరిని కలుపుకొని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని ఆమె అన్నారు.

## గండేపల్లి లో కూటమి సంవత్సర పాలన పండుగ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**కాకినాడ జిల్లా జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి లో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం ప్రక్కన కుటమి ప్రభుత్వ ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా పాలన పండుగ కార్యక్రమం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే టీటీడీ బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలంలోని 2025 -26 సంవత్సరం లో పలు అభివృద్ధి పనులకు పైలాన్ ఆవిష్కరణ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటు అయినప్పటి నుంచి గండేపల్లి మండలంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని మిగిలిన5. కోట్ల 50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నుండి అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ప్రజలకు సంక్షేమ అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, అడపా భరత్ కుమార్, కుంచె రాజా, పరిమి బాబు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, కందుల చిట్టిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఈ ఈ, ఆర్ అండ్ బి ఈ ఈ, గండేపల్లి ఎమ్మార్వో, ఎండిఓ, కుటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుగ్గలి రంగా శాలివాహన కు సన్మానం



**తుగ్గలి జూన్ 11 అఖండ భూమి న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన తుగ్గలి రంగా కు ఇటీవల పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా నియమించారు. దీంతో పాఠశాలలో విద్యను అభ్యసించే సమయంలో ఉండే మిత్రులు పత్తికొండ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన రంగా ను శాలువా పూలమాలతో ఘనంగా బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ తమ మిత్రుడు చిన్న వయసులోనే రాజకీయంగా పదవులను చేపట్టడం ఎంతో సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు రంగస్వామి, నాగేంద్ర, బ్రహ్మయ్య, మస్తాన్, రఫీ, పురుషోత్తం, నాగేష్, రాంబాబు, రమేష్, ఓబులేసు, రంగనాయకులు, బసప్ప, రంగయ్య శెట్టి, లక్ష్మీనారాయణ, రాజు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** చేనేత జౌళి శాఖ నుండి చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని చేనేత కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా మినీ క్లస్టర్ లో 93 లక్షల రూపాయలు మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో ఉన్న చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం విధివిధానాలు, దానికి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించటం కోసం ప్రత్తిపాటి పుల్లారావు తో అధికారులు చర్చించారు. అతి త్వరలోనే నియోజకవర్గంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చూడాలి అని ప్రత్తిపాటి అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమల రవి, కందుల రమణ, గంజి శ్రీనివాసరావు, అవ్వారు రమేష్, మనోహర్, ఈవూరి బ్రహ్మానందం, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలను సత్ పౌరులుగా తీర్చిధాల్సిన భాధ్యత తల్లిదండ్రులదే

శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** బిడ్డలను సత్పరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను తల్లిదండ్రుల విస్మరించకుండా స్వాకరిచాలని శ్రీత్రిదండి దేవనాథ రామానూజ జీయర్ స్వామి పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరంలో నూతనంగా నిర్మించిన శ్రీ మొదకొండమ్మ తల్లి ఆలయాన్ని ఆయన బుదవారం సందర్శించారు. అనంతరం భక్తుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషిలోనూ సత్వతమో, రజోగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. గిరిజన విద్యార్థులు సైతం ఆహారపు అలవాటుకు నియత్రించకుండా వేద వేదాంగాలను సులువుగా అభ్యసించగలుగుతున్నట్టు తెలిపారు. దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఇటీవల కృష్ణదేవిపేట లో నిర్వహించిన సామూహిక వివాహాలకు స్వయంగా చిన జీయర్ స్వామి హాజరుకావటం పట్ల వారందరి పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రసాద్ దంపతులను సత్కరించారు. భక్తులు విరివిగా హాజరై పూజలు చేశారు.

## రైతన్నలకు అండగా జగనన్న పోరుబాటకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



**యర్రగొండపాలెం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం రైతన్నలకు అండగా.. జగనన్న పోరుబాటలో భాగంగా పొదిలికి విచ్చేసిన సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు పొదిలికి వేలాదిగా తరలివెళ్లారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లో పొదిలికి చేరుకుని తమ నేతకు స్వాగతం పలికారు. ఆకు పచ్చని కండువాలతో, పార్టీ జెండాలతో, నినాదాలతో పొదిలి సందడిగా మారింది. నేతను చూసేందుకు వచ్చిన ప్రజల సంఖ్యకు పొదిలి పట్టణం హర్షధ్వానాలతో మార్మోగింది.

## ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో ఏరువాక పండగ కార్యక్రమం



**కాట్రేనికోన జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ఎప్పటికప్పుడు ఆదునిక టెక్నాలజీ అందిపుచ్చుకుంటూ, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ సూచనలను పాటిస్తూ రైతులు లాభసాటి వ్యవసాయం చెయ్యాలని ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మృగశిర కార్తె ప్రారంభం,రైతుల వ్యవసాయ పండుగ ఏరువాక పున్నమి రోజున పురస్కరించుకుని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐ.పోలవరం మండలం పాత ఇంజరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సుబ్బరాజు పాల్గొని మాట్లాడారు.. భూసార పరీక్షలు ఆధారంగా పకృతి వైపరీత్యాలు ను తట్టుకుని నిలబడే వరి వంగడాలను ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు...గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోకపోవడం, కాల్వల్లో పూడిక తీతలు తీయక పోవడం తో రైతులు ఇబ్బందులు పడ్డారని ఒక్కొక్కటిగా నేడు ఇబ్బందులు తొలగిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.. ఈసందర్భంగా నాగలికి,ఎద్దులకు పూజలు నిర్వహించి దుక్కు దున్నడం ద్వారా వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు...రైతులకు వరి విత్తనాలు, భూసార పరీక్షా పత్రాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద,రాష్ట్ర పార్టీ కార్యదర్శి గుత్తుల సాయి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, శెట్టి బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు , సీనియర్ నాయకులకు గోలకోటి దొరబాబు,దూలిపూడి బాబి,ఎం.గంగసూర్యనారాయణ, సాగిరాజు సూరిబాబు రాజు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 12-06-2025

# డిప్యూటీ తహాశీల్దారుగా కె.రామకృష్ణ



**వేపాడ జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** వేపాడ మండల తహసీల్దార్ కార్యాలయం డిప్యూటీ తహసిల్దార్ గా కె.రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన కే. సన్యాసినాయుడు బదిలీపై మన్యం జిల్లా వెళ్లారు.కాగా రామకృష్ణ గతంలో ఇక్కడ డిప్యూటీ తహశీల్ధారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ గా లక్కవరపుకోట మండలం వెల్లి మరల వేపాడ డి.టి గా బాధ్యతలు స్వీకరించడం మండలంలో అందరికీ సుపరిచితుడుగా పరిచయాలు ఉండడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్







**కాకినాడ జిల్లా జగ్గంపేట, గండేపల్లి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవనం ఆరు కోట్ల 50 లక్షలతో గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నుంచి వర్చువల్ గా ప్రారంభించగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా 30 పడగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 6 కోట్ల 50 లక్షలతో అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని ఈరోజు ప్రారంభించుకున్నామని అన్నారు. ఇక్కడే పోస్టుమార్టం నిర్వహించడానికి బిల్డింగ్ కూడా నిర్మించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డాక్టర్ స్వప్న, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంగి రాంబాబు, డాక్టర్ ప్రణీత్ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పెద మాకవరం ఆశ్రమ బాలికల

# పాఠశాల హెచ్ ఎం బాధ్యతలు స్వీకరణ

పాఠశాల హెచ్ఎం "సుమ్మర్ల సంధ్య."



**కొయ్యూరు, జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం పెదమాకవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల ప్రదానోపాధ్యాయురాలిగా సుమర్ల సంధ్య బుదవారం నియమితులైయ్యారు. ఇంతవరకు కొమ్మిక బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం గా పనిచేస్తూ బదిలీ పై ఆమె ఇక్కడ నియమితులైయ్యారు. ఇక్కడ పనిచేసే హెచ్ ఎం దేవేశ్వరరావు ఇటీవల పదవీ విరమణ గావించటంతో ఆమె ఈ పాఠశాలలో నియమితులైనట్టు నూతన హెచ్ ఎం సంధ్య తెలిపారు. పాఠశాలలో బాలికలకు నిత్యం ప్రత్యేక స్టడి విధానాన్ని అమలు చేస్తూ వారంతా టెస్టులతో విద్యార్థినీలకు మెరుగైన విద్య అందించటం ద్వారా క్రమ శిక్షణ గల పాఠశాలగా తీర్చిదిద్దుటకు తగిన చర్యలు తీసుకుంటానని నూతన హెచ్ ఎం సుమర్ల సంధ్య తెలిపారు.

# వారి ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదు

జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

**నాతవరం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో రోడ్డు వేయడం కోసం ఇల్లు ఖాళీ చేయాలని తాను ఒత్తిడి, దౌర్జన్యం చేస్తున్నానని వస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర వెల్లడించారు. ఓ యూట్యూబ్ ఛానల్లో పేదల ఇళ్లను రోడ్డు వేయడం కోసం ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారని వస్తున్న కథనంపై ఆయన తీవ్రంగా స్పందించారు. వాస్తవానికి అది ప్రభుత్వ స్థలమని, రోడ్డు వేయడం కోసం ఇప్పటికే నాతవరం తహశీల్దార్ చర్యలు చేపట్టారన్నారు. దీంతో సదరు వ్యక్తులు ఆ స్థలంలో రాత్రికి రాత్రే పాకను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరు వ్యతిరేకంగా ప్రవర్తించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకొని వార్తా కథనాలు ప్రచురితం చేయాలని, కావాలని, కక్షపూరిత వార్తలు ప్రచురిస్తే కోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు.


# నల్లగొండ అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో తాండవ కాలువ గట్టున వెలసిన శ్రీ శ్రీ నల్లగొండ అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం గురువారం నిర్వహించుటకు ఆలయ కమిటీ ధర్మకర్త పోలిరెడ్డి చినరాజు సలహాలు చేస్తున్నందున అమ్మవారికి వేకుజామనే అభిషేకములు పూజలు నిర్వహిస్తున్నందున నాతవరం గ్రామ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన తెలిపారు

## డిప్యూటీ తహసిల్దార్ ఉప్పలపాటి

# విజయభాస్కర్ బాధ్యతల స్వీకరణ



**యర్రగొండపాలెం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల డిప్యూటీ తహసిల్దారుగా ఉప్పలపాటి విజయభాస్కర్ ఈరోజు మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. తర్లపాడు మండల డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తూ జనరల్ ట్రాన్స్ఫర్ లో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల ప్రకారం యర్రగొండపాలెం మండల డిటిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెవిన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల కార్యక్రమానికి భీంగల్ ప్రజలు ఘన స్వాగతం పలికారు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో ఈరోజు బుధవారం నాడు వందరోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆధ్వర్యంలో నాలుగో వార్డ్ లో కూరగాయల హనుమాన్ గుడి ప్రాంతంలో నిత్యం చెత్త వేసే ప్రాంతంలో చెత్తను తొలగించి కాలనీవాసులతో కలిసి చెత్త వెయ్యవద్దని ప్రతిజ్ఞ చేయించిన మున్సిపల్ కమిషనర్ నాలుగో వార్డ్ మహిళలతో కలిసి మొక్కలను నాటడం జరిగింది. అని భీంగల్ కమిషనర్ తెలిపారు. మొక్కలు నాటడం ఎంతో ముఖ్యం అనుకున్నప్పుడు దాన్ని కాపాడటం సుగా అంతే ముఖ్యమని కమిషనర్ మహిళలకు చెప్పడం జరిగింది మున్సిపాలిటీ చెత్త బండి వచ్చినప్పుడు తప్పనిసరిగా తడి పొడి చెత్తను మున్సిపల్ వాహనానికే అందించాలని ప్రజలకు చెప్పడం జరిగింది ఎక్కడ కూడా చెత్త పారవేయొద్దు అన్నారు.వార్డ్ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. వర్షాకాలం దృష్ట్యా కాలనీలోని ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది మెప్మా అధికారులు బద్రి జలజ మేడం మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన హరితహారం 100 రోజుల కార్యక్రమానికి మన ఇంటి పని అనుకొని నాటిన చెట్లని కాపాడడం మన బాధ్యత అనుకొని చెట్లని పెంచాలని మహిళలకు సూచించారు మరియు గ్రామ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ సిబ్బంది ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు మహిళలు పెద్ద సంఖ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ప్రజా అవసరాలు తీర్చింది

జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి గ్రామాలలో

కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సర వేడుకలు





**జగ్గంపేట నియోజకవర్గంలో జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం జగ్గంపేట నియోజకవర్గం లోని కిర్లంపూడి,జగ్గంపేట, గండేపల్లి గ్రామాల్లో 2025 -26 సంవత్సరం లో పలు అభివృద్ధి పనులకు పైలాన్ ఆవిష్కరణ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. జగ్గంపేట లో జరిగిన కార్యక్రమానికి కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ హాజరై శంకుస్థాపన స్థూపం ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటు అయినప్పటి నుంచి జగ్గంపేట నియోజకవర్గంలో 21 కోట్ల 35 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నుండి అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ప్రజలకు సంక్షేమ అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఆయన అన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు.. డీఎస్సీ పరీక్షలు కూడా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పెంపు చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభించనున్నారు. అలాగే ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, జనసేన ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, మూడు మండలాల కూటమి నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు నెలలుగా లక్షల్లో రిచార్జు..సేవలందని సెల్ టవర్స్



కనీసం పట్టించుకోని బిఎస్ఎన్ అధికార్లు.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ' సెల్ సేవలు " గిరిజన వాసులకు ఏమాత్రం ఆనందంలేదు సరికదా! సెల్ ఉందనే తృప్తికానీ.. మేం వాడుతున్నాం అనే అనుభూతి కానీ లేకుండా పోయింది. ప్రతి నెల 'రీచార్జ్ ' వందల్లో, వేల రూపాయిలు చెల్లించక తప్పటం లేదు.. ఫోన్ ఉపయోగ పడిన పాపాన పోలేదు.. అంటూ సెల్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత మూడు నెలలుగా ఇదే పరిస్థితి ఎదుకొంటున్నా పరిస్థితిపై సంభధిత బిఎస్ఎన్ఎల్ సంస్థ అధికార్లకు మొరపెడుతున్న తమ గోడు వినేనాథుడే లేని పరిస్థితి.కొయ్యూరు మండలం శివారు బాలారం, కంతరం, బకులూరు, అంకంపాలెం, నెల్లిపూడి, కొమ్మిక, పాతబాలారం, కొత్తూరు, తదితర గిరిజన గ్రామాలకు సెల్ సేవలు అందటం లేదు.ఈ ప్రాంతంలో బిఎస్ఎన్ఎల్ టవర్స్ నిర్మించిన నాటి నుంచి ఏమాత్రం ఉపయోగపడలేదని ఆయా ప్రాంత వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా నెలనెల వేల సంఖ్యలో ఉన్న బిఎస్ఎన్ఎల్ వినియోగదరులంతా రిచార్జి వేసుకోవటంమే తప్పా! ఏ రోజు సిగ్నల్ రాక, అండి ఉపయోగపడక నా నా అవస్థలు పడుతున్నామని అంటున్నారు. బాలరం సమీపంలో దాదాపు 20కిలోమీటర్ల మేర పనిచేసే సెల్ టవర్ ఏర్పాటు చేసినా ఏ మాత్రం పనిచేయక ఆయా ప్రాంత ప్రభుత్వ విధులు నిర్వహించే వారంతా తగిన సామర్థ్యం కలిగిన నెట్ వర్క్ లేక, ఉద్యోగులు, ఫోన్ వాడకం చేసే వినియోగ దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు చెబుతున్నారు. ఇదే ఏరియా లో ఎయిర్ టెల్, జియో వంటి ప్రవేట్ నెట్ వర్క్ సంస్థల టవర్స్ అన్నా ఆ నెట్ వర్క్ వినియోగదారులకు ఈ భాధలు తప్పటం లేదంటున్నారు. ఫోన్ అండి ఉపయోగం లేదని, నెలనెల వందల్లో, వేలల్లో ఖర్చు చేయటం తప్పా! పనిచేయని వీటితో భాధలు పడేకంటే.. పోయి రావటమే మేలని పరిస్థితి ఉందని వారంతా వాపోతున్నారు. దాదాపు పాత రోజులో నే ఉన్నామని, చెట్లేక్కి, కొండలెక్కి ఫోన్ కోసం కిలోమీటరర్లు వెళ్లి అష్టకష్టాలేదురుకొంటున్నట్టు ఆయా ప్రాంత సెల్ వినియోగ దారులు అంటున్నారు. కొయ్యూరు మండలంలో ఏర్పాటు చేసిన దాదాపు భూదరాళ్ళ, మాటాం భీమవరం, కొత్తపాలెం, శరభన్నపాలెం, కొమ్మిక తదితర 15 బి ఎస్ ఎన్ ఎల్ సెల్ టవర్స్ నిర్మించిన సేవలు అందించటంలో పూర్తిగా నిరూపయోగంగానే ఉన్నాయి.బిఎస్ఎన్ఎల్ సంస్థ వినియోగదారుల భాదలపట్ల స్పందించాలని, జిల్లా కలెక్టర్, సంబధిత శాఖ ఉన్నతాధికార్లూతమభాధలు పట్టించుకోవాలని ఆయా ప్రాంత వినియోగదారులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది,సచివాలయం ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్యదర్శి హత్య వీడిన మిస్టరీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి అక్రమ సంబంధం పంచాయతీ కార్యదర్శి హత్యకు కారణమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు బుధవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు ఈనెల 5న ఇంటి నుండి వెళ్లిన చిన్న కొడుకు పంచాయతీ కార్యదర్శి ధారావత్ కృష్ణ తిరిగి రాలేదని కుటుంబ సభ్యుల మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ఈనెల 7న చిన్న కొడప్గల్ మండల కేంద్రంలోని రెడ్డి చెరువులో కృష్ణ హత్య కు గురయ్యాడని బాన్సువాడ డిఎస్పి ఆధ్వర్యంలో ప్రత్యేక ధైర్యం బృందం ఏర్పాటు చేసినట్లు చెప్పారు పోలీస్ విచారణ చిన్న కొడప్గల్ గ్రామానికి చెందిన లింగంపేట మల్కయ్య అతని భార్య సుజాత వారి కులస్తులు ఎర్రనోళ్ళ బాలరాజు లింగంపేట మల్కయ్య అనే నలుగురు హత్యకు కారణమని తెలియడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేసినట్లు తెలిపారు 8 నెలల క్రితం సుజాత భర్త మాల్కయ్య బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లి మూడు నెలల పాటు కూలి పని చేసుకొని తిరిగి వచ్చి గ్రామంలో పనిచేసుకుంటున్నాడని తెలిపారు భార్య సుజాతకు పంచాయితీ కార్యదర్శి కృష్ణతో అక్రమ సంబంధం ఉందని తెలిసి ఇరువురి మధ్య గొడవలు జరిగేదన్నారు భార్యాభర్తల కాపురం చక్కదిద్దుకోవడం కోసం కృష్ణను హత్య చేయాలని ఇద్దరు కులస్తులు సహకారంతో పథకంలో భాగంగా నలుగురు కలిసి కత్తి గొడ్డలి ఇనుపరాడు రోకలితో కొట్టి హత్య చేసి రెడ్డి చెరువులో పారేశారని తెలిపారు ఈ మేరకు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నమని వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి గొడ్డలి ఇనుపరాడు రెండు మోటార్ సైకిల్ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు కేసు త్వరగా చేదించిన బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి బాన్సువాడ రూలర్ సీఐ రాజేష్ లను ఎస్పీ సిబ్బందిని అభినందించారు

# స్టేషన్ రోడ్ లో పౌర్ణమి సందర్భంగా అన్నదానం..

శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్ లో పౌర్ణమి సందర్భంగా శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సేవకులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ 14 నెలల నుండి పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కుటుంబ అభివృద్ధికి,ఆరోగ్యం,ఐశ్వర్యం, బాంధవ్యాల ఉన్నతి కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి 251 రూపాయలను సంవత్సరం నుండి అందజేస్తున్న దాతల కుటుంబాల అభివృద్ధికి ప్రార్థనలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రతి నెల 600 నుండి 700 మందికి అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే దాతలు 251 రూపాయలను 9849601438 నెంబర్ కి పంపించాలని,మరిన్ని వివరాలకు ఈ కల్కి ఆలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవకులు డాక్టర్ బాలు,దోమకొండ శ్రీనివాస్, మామిడి రాకేష్,పార్శి శ్రీనివాస్, కొండ రుక్మయ్య,గూడెం వెంకటేశం, కంచర్ల శంకర్ లు పాల్గొనడం జరిగింది.

# 18కేజీల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న తాండూర్ పోలీస్



**బెల్లంపల్లి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.ఆయన కథనం ప్రకారం మహారాష్ట్ర గోండు పిప్పిరి నుండి నకిలీ పత్తి విత్తనాలను తీసుకోవస్తుండగా బోయపల్లె గ్రామ సమీపంలో మాసాడి రవీందర్ అనే యువకుడి వద్ద నుండి 18 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.వీటి విలువ సుమారుగా 54 వేల వరకు ఉంటుందని ఎస్ఐ వివరించారు.ఇట్టి నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ఈ విత్తనాలను తన వ్యవసాయ భూమిలో వేసేందుకు తీసుకురావడం జరిగిందని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదని అలాగే వీటిని రైతులు కూడా కొనుగోలు చేసుకోవద్దని ఎక్కడైనా అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.తాండూర్ మండల వ్యవసాయ అధికారిని సుష్మ పర్యవేక్షణలో పంచనమా నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు...

# అమ్మ మాట - అంగన్వాడీ బాట





**బెల్లంపల్లి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ 33వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో స్రి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు.అంగన్వాడి సెంటర్ల యొక్క ప్రాధాన్యత పలువురు ప్రజలకు,అలాగే లబ్ధిదారులకు తెలియజేశారు.మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అందరూ అంగన్వాడీలో చేర్పించాలని,ఫ్రీ స్కూల్ మెటీరియల్ ప్రదర్శన చేశారు,ప్లకార్డులతో బస్తీ వీధులల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీతో భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ ప్రసన్న,అంగన్వాడి టీచర్లు పద్మావతి,రాజేశ్వరి,ఆయమ్మాలు భాగ్య, సునీత,మునెమ్మ,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పోయిన సెల్ ఫోన్లను బాధితులకు ఏసీపీ చేతులమీదుగా అందజేత



**బెల్లంపల్లి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోనీ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ తమ సెల్ ఫోన్లను పోగొట్టుకొని వాటి యొక్క వివరాలను సిఐఅర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్లో ఫిర్యాదు చేసుకున్నరు.వారి యొక్క ఫిర్యాదు అందుకున్న వన్ టౌన్ సిఐ దేవయ్య,సిఈఐఆర్ ఆపరేటర్ ఇవి రామకృష్ణ,సిబ్బందిని అప్రమత్తం చేసి సెల్ ఫోన్లను గుర్తించి బుధవారం బాధితులకు బెల్లంపల్లి ఏసీపీ చేతులమీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ... ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా,దొంగిలించబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఆ వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లో నమోదు అవుతాయని తెలిపారు.సెల్ ఫోన్ వినియోగదారులు తాము సెల్ ఫోన్ కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా సంబంధిత బిల్లులు,ఐఎంఈఐ నెంబర్ లు భద్రపరచాలని తెలిపారు.నేటి సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సెల్ ఫోన్ ల పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని బెల్లంపల్లి ఏసిపి సూచించారు.బాధితులు తమ సెల్ ఫోన్ పోయిందని తెలియజేసిన వెంటనే స్పందించి తమ ఫోన్ ట్రాకింగ్ చేసి అప్పగించినందుకు గాను బెల్లంపల్లి ఏసిపి కి,1టౌన్ సిఐకి,సిబ్బందికి బాదితులు కృతజ్ఞతలు తెలిపారు...

# పార్టీ బలోపే దానికి కృషి చేస్తా

టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. పార్టీ బాధ్యతలు తూచా తప్పకుండా పాటిస్తానని కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినాము ఉంటామని రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ ఎత్తున గెలిపించుకోవడమే తమ లక్ష్యమని అన్నారు. తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు. ఎన్నికల అనంతర మున్సిపల్ చైర్మన్ గా, ప్రస్తుతం టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా పార్టీ తనకు సముచిత స్థానం ఇచ్చిందన్నారు. పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, తనపై నమ్మకం ఉంచి టీపీసీసీ సెక్రెటరీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలలోపు శిశువులను

# అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపాలిటీ పరిధి లోని లింగాపూర్ లోని 9 , 11 వ వార్డ్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం లో బుధవారం నాడు 0 టు 5 సంత్సరాల లోపుపిల్లల ను అంగన్వాడీలో చేర్పించాలని, పూర్వప్రథమిక విద్యను ఇంగ్లీష్ లో కూడా బోధించడం జరుగుతుందనీ అంగన్వాడి టీచర్ ఉమారాణి తెలిపారు. శిశువుల పూర్తి సంరక్షణ తో పాటు పోషక ఆహారం కూడా అంది స్తాంఅనిఅంగన్వా డీ టీచర్ వైద్య.ఉమారాణి పేర్కొ న్నా రు. ప్రత్యేకంగా కేంద్రాన్ని అలం కరించిసరస్వతిపూజనుకూడా నిర్వహించారు.ఈకార్యక్రమంలోతల్లులు కొత్తగా ప్రవేశంపొందిన చిన్నారులుఉన్నారు.ఆయా లక్షిమి, తల్లులు పాల్గొని పాట రూపం లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

# సాహసోపేత నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలుపుతున్న వ్యక్తి మోదీ





ఏళ్ల తరబడి నిరక్షణ కి చరమ గీతం పాడి
370 ఆర్టికల్ రద్దు, రామమందిర నిర్మాణం చేసిన వ్యక్తి మోదీ..
మోది హయంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది..
ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణం చేసి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. విలేకరుల సమావేశం అనంతరం బీజేపీ జిల్లా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న భారతదేశాన్ని సస్యశ్యామల దేశంగా తీర్చి దిద్దుతున్న వ్యక్తి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. 11 సంవత్సరాలుగా దేశాన్ని అన్ని రంగాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయని అన్నారు. దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భావిస్తున్నారని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడమే కాకుండా రామజన్మ భూమిని నిర్మించాడని పేర్కొన్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు 90% నిధులను మంజూరు చేసి రోడ్లను వేయడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ కాంగ్రెస్ ప్రభుత్వం కి చరమగీతం పాడి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న 22 వేల మంది భారతీయులను మోడీ భారతదేశానికి తీసుకువచ్చారన్నారు. ప్రతి రంగానికి నిధులను మంజూరు చేస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తి దేశానికి దొరకడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, రవీందర్రావు, నాయకులు నరేందర్ , సురేష్, వేణు, సంతోష్, అనిత, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, బాలమణి, హారిక, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్ చార్జీలను తగ్గించాలి

పెంచిన బస్ చార్జీలు,బస్సు పాస్ చార్జీలు తగ్గించకుంటే బస్సు భవన్ ముట్టడిస్తాం
విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించాలి
ఎంసిపిఐ(యూ) ఏఐఎఫ్డిఎస్, డిమాండ్




**బెల్లంపల్లి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోనీ ఎంసిపిఐ(యూ)పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పెంచిన బస్ చార్జీలను,బస్ పాసులను,తగ్గించాలని ఆర్డీవో కార్యాలయంలో స్టాటికల్ ఆఫీసర్ గురువయ్య,సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏంసిపిఐ(యూ)పార్టీ,ఏఐ ఎఫ్డిఎస్ నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకొని మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా ఆర్థిక భారంతో సతమతమవుతున్న సామాన్య ప్రజలపై,విద్యార్థులపై,చార్జీల భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు మనోవేదనకు గురిచేస్తున్నదని అరకొర జీతాలతో ఇతర ప్రాంతాలకు వెళ్తూవస్తు కుటుంబం పోషించుకుంటున్న సామాన్య ప్రజలపై ఈ బస్ చార్జీల భారాన్ని మోపడం అనేది చాలా సిగ్గుచేటన్నారు. బస్సులలో రద్దీని తగ్గించే విధంగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను పెంచే ఆలోచన ప్రభుత్వం చేయాలి కానీ బస్ చార్జీల పెంపు పేరుతో బస్సులలో రద్దీని తగ్గించడం అనేది ప్రభుత్వ అనాలోచిత విధానానికి నిదర్శనమన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా,పల్లె,పట్టణ,మారుమూల ప్రాంతాల నుండి వేలాది మంది విద్యార్థులు బస్సులలో ప్రయాణిస్తూ విద్యను అభ్యసిస్తున్నారని విద్యాలయాలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపిస్తున్న సవితి తల్లి ప్రేమకు నిదర్శనమని నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించి వారి ఉన్నత విద్యకు సహకరించాలని వెంటనే పెంచిన బస్ చార్జీలను,తగ్గించకపోతే ఎంసీపీఐ(యూ)పార్టీ అన్ని పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,సబ్బని రాజశేఖర్,తోగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు




**కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కొండాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుర్ర సందీప్ గౌడ్, కొండాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బట్టు సాయిలు, కొండాపూర్ గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్, కంచు మహల్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇగ్గడి అశోక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బట్టు సంతోష్, దయ్యాల గంగారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చెయ్యని అభివృద్ధి మదన్ అన్న ఎమ్మెల్యే అయిన 18 నెలలో చేసి చూపించడం జరిగిందన్నారు. 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. గతంలో ఎన్నడు లేని విధంగా 50 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. ప్రతి ఒక్క గ్రామంలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్య ను తీర్చారు. అని గుర్తు చేశారు. ముఖ్యంగా లింగంపేట మండలంలో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ తీసుకుని వచ్చి రైతుల భూ సమస్యలు తీరుస్తున్నారు. అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు కుడా మదన్ మోహన్ కృషితో ముందుకు సాగుతున్నాయి అని గుర్తు చేశారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ %a% బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధానికి విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ ఆంటీ నార్కోటిక్ విభాగం ఇంచార్జ్ సోమనాథం కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ. 42.98 కోట్ల విలువ చేసే ఆల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అల్ప్రాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో డిపిఆర్ఓ బి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రారంభించిన కలెక్టర్...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో దోమకొండ ప్రాజెక్ట్ మాచారెడ్డి మండలం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకి ఎగ్ బిర్యానీ వండి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. కిచెన్ గార్డెనింగ్ లో భాగంగా బీర సొర కాకర వంటి తీగజాతి మొక్కలను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్లో న్యూట్రి గార్డెన్ మరియు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, పిల్లల పౌష్టికాహారం ఉద్దేశించి పోషణ అభియాన్ లో సరైన డేటా ఇవ్వాలని బాలింతలు, గర్భవతులు పౌష్టికాహారాన్ని విధిగా స్వీకరించాలని దీనికి తగిన ఏర్పాట్లు అంగన్వాడి అధికారులు టీచర్లు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి అంగన్వాడీ సెంటర్లో ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ మరియు టాయిలెట్ ఫెసిలిటీ ఉండాలని ఇందుకుగాను సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలు 100% అటెండ్ అయ్యేలాచుడాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలతొ ఏబీసీడీ చెప్పుంచారు. పిల్లలతో సెల్ఫి విత్ అంగన్వాడీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇస్తానన్న బోనస్, రైతు భరోసా ఎక్కడ

తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా..వినతి పత్రం అందజేత.



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, రైతులు పండించే వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్, పెట్టుబడి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి, భారత కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఒక్కొక్క రైతుకు 22.500 రావలసి ఉందని రైతులకు రావలసిన డబ్బులను వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు బాకీ పడ్డ మొత్తాన్ని ఇచ్చేవరకు కిసాన్ మోర్చా రైతాంగం వెంటే ఉంటూ ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సాయికుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పెయింటర్ రాజు, కస్తూరి గంగాధర్, గంగాధర్ గౌడ్, ప్రవీణ్, వీరేశం, కృష్ణ, నరేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి


ఉచిత పుస్తకాలు, హాస్టల్, భోజన సౌకర్యాలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పిప్రి రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించేందుకు పట్టు బిగించారు. ప్రిన్సిపాల్ విజయానంద రెడ్డి ఆదేశాలతో బుధవారం ఆర్మూర్ పట్టణం. పెర్కిట్ తో పాటు మండలంలోని ఇస్సాపల్లి, గంగుపల్లి గ్రామాల్లో లెక్చరర్స్, అధ్యాపక బృందాలు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని, ఎస్సి, బిసి, మైనార్టీ విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, హాస్టల్, భోజన సౌకర్యంతో పాటు అర్హత గల అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఆమె ఇవ్వడంతో ఒకేరోజు పదిమంది విద్యార్థులు కళాశాలలో చేరినట్లు కళాశాల అధ్యాపకుల బృందం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అవగాహన కల్పించిన వారిలో సుభాష్, చంద్రశేఖర్, చంద్రమోహన్, లక్ష్మణ్, నరేష్, గంగాధర్, కృష్ణమోహన్, సుమన్, రామకృష్ణ, విజయలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా..
ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ రక్తదాతల దినోత్సవం జూన్ 14 ను పురస్కరించుకుని శనివారం రోజున ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని పేషంట్ల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 304.7 మిలియన్ యూనిట్ల రక్తం అవసరం ఉండగా 272.3 మిలియన్ యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందని దీని వలన సకాలంలో రక్తం దొరకక చాలా మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది అని అన్నారు.2025 ప్రపంచ రక్తదాతల దినోత్సవం నినాదంగా లిరక్తదానం చేద్దాం ఆశను పంచుకుందాం, కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు చేసింది అని అన్నారు. ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు శిబిరం ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డిలో కొనసాగుతుంది అని అన్నారు.రక్తదానం చేసిన ప్రతి రక్త దాతకు ప్రశంస పత్రాలను,కీ చైన్ ను అందజేస్తామని తెలియజేశారు.రక్తదానం చేయాలనుకున్న రక్తదాతలు ఈ నెంబర్లను 9492874006,8897349872 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## ఇంద్రకరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెల్పిన కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి టిపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమకమైనందున మర్యాదపూర్వకంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ తో డిసిసి నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు అయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవి రావడానికి కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,బాపూరెడ్డి,మాజీ సర్పంచ్ నర్సింలు, సాజిద్, ఆంజనేయులు,బాబు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పలుగుట్టను పెకిలిస్తున్నారు..

-16 ఎకరాలు కబ్జా చేసి అక్రమంగా మొరంను తరలిస్తున్నారు..

-చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి ఆరోపించిన గ్రామస్తులు..

-నిర్లక్ష్యం చేస్తున్న ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలని డిమాండ్..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం నందిపేట్ మండల కేంద్రంలోని పలుగుట్ట సర్వేనెంబర్ 629, 630 లో గల ప్రభుత్వ భూమిని నందిపేట్ మండల కేంద్రానికి చెందిన పెట్రోల్ బంక్ జోహార్ బాబు అక్రమంగా ప్రవేశించి 16 ఎకరాలకు పైగా భూమి కబ్జా చేశాడని, ఖాజా, ఆంధ్ర నగర్ కు చెందిన మాజీ సర్పంచ్ రామకృష్ణ లు ఎలాంటి రెవెన్యూ అనుమతులు లేకుండా దొంగతనంగా గత రెండు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక క్షేత్రమైన పల్లి గుట్ట పుణ్యక్షేత్రం నుండి రాత్రుల్లో మొరం తరలిస్తున్నారని, వాహనాలకు అడ్డంగా ఉన్న పచ్చని వనరులను ధ్వంసం చేశారని, ఫిర్యాదులు చేసిన స్థానిక తాసిల్దార్ పట్టించుకోలేదని దీనిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి కబ్జాకోరులపై, మొరం మాఫియాను కఠినంగా శిక్షించి, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న నందిపేట్ తాసిల్దార్ వెంటనే సస్పెండ్ చేయాలని గురువారం నందిపేట గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి డిమాండ్ చేశారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించిన

భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** భీమ్ గల్ మండలం బెజ్జోర గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా ఈ రోజు బుధవారం నాడువాడి పిల్లలకు టీచర్లు ఆయాలు స్వాగతం పలికి తల్లిదండ్రులకు అంగన్వాడి సేవల గురించి వివరించడం జరిగింది అని అంగన్వాడి టీచర్లు 3 సం నుండి 6 సంవత్సరాల వరకు వయస్సు గల పిల్లలను అంగన్వాడీ లో చేర్పించాలని కోరడమైనది..పోషక ఆహారం అంగన్వాడి కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు నాణ్యత మైన ఆహారం అందించడం, ప్రభుత్వ లక్ష్యమని అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది నైపుణ్యంతో కూడిన ఆటపాటలతో కూడిన విద్యను పిల్లలకు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో %×జణూ% సీడీపీఓ స్వర్ణలత మేడం సూపెర్వైజర్ శారదా మేడం తదితరులు గ్రామ పిల్లలు ఆ గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ ద్వారా పాఠశాలలు ఉన్నప్పుడు మన పిల్లలకు ప్రైవేట్ స్కూల్ కి పంపొద్దని తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు చెప్పడం జరిగింది ప్రభుత్వం మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులని నియమించి పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్ష్యమని ఎంపీడీవో సంతోష్ కుమార్ గారు గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు మహిళా మండల్ సభ్యురాలు అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది

## బి.ఆర్.కె భవన్ వద్ద కేసీఆర్ మద్దతుగా

# శేరిలింగంపల్లి బి.ఆర్ఎస్ పార్టీనాయకులు



**శేరిలింగంపల్లి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కాలేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి ఆర్ కే భవన్ కు చేరుకున్నారు కాళేశ్వరం కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, మిద్దెల మల్లారెడ్డి అద్వర్యంలో కెసిఆర్ కి మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లారు. మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ మరి తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవినీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి, బట్ట కాల్చి మీద వేసి దోషిగా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణం ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉన్న గొప్ప నాయకుడు ఆయనని ఎవ్వరూ ఏమి చెయ్యలేరు అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం చేతకాక. కేసీఆర్ బలపడు తున్నారు, బి ఆర్ ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారంలోకీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతి నీ అనుసరిస్తున్నారు, అని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారని కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్. బాబాయ్. శంకర్ నాయక్. సతీష్. రాజు ముదిరాజ్. అవినాష్ రెడ్డి. శ్రీనివాస్.. జాకీర్ తదితరులు పాల్గొన్నారు


# జోరుగా సాగుతున్న ఇసుకే రవాణా




**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** వేల్పూర్ ఎస్సై వెల్లడించిన వివరాలు కేసు వివరములు ఏమనగా ఈరోజు ఉదయం 11:00 గంటల సమయంలో జనకంపేట్ విలేజ్ వేల్పూర్ మండల్ శివారులో వెహికిల్ చెకింగ్ చేస్తుండగా, ఒక లారీ నెంబరు %ూ15ఖజ%6594 గలది పచ్చల్నాడుకుడ నుండి ఆర్మూర్ వైపు వెల్లుచుండగా దానిని ఆపి తనిఖీ చేయగా దానిలో ప్రభుత్వ ఆస్తి అయినటువంటి ఇసుకను ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా తరలిస్తున్నారు, అట్టి లారీ డ్రైవరు దియోవల్ వినయ్, మామిడిపల్లి గ్రామము ఆర్మూర్ మండలం ని విచారించగా. అతను గత రెండు సంవత్సరాల నుండి లారీ డ్రైవర్ గా మహిపాల్ నివాసం బ్రాహ్మణపల్లి గ్రామము, జక్రంపల్లి మండలం వద్ద పనిచేస్తున్నాడు. ఇద్దరు కలిసి అక్రమంగా డబ్బులు సంపాధిచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆస్తి అయిన ఇసుకను జగిత్యాల జిల్లా లోని కథలాపూర్ మండలంలో గల వాగు నుండి అక్రమంగా తరలించి బయట వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముకొని డబ్బులు సంపాదిస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఇట్టి విషయంలో ఇద్దరి పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అట్టి ఇసుకతో గల లారీ ని పిఎస్ కి తీసుకువచ్చి సుమోటో కేసు నమోధు చేయనైనది. వేల్పూర్ ఎస్సై చెప్పడం జరిగింది

# కూతురుపై కన్నెత్తి చూడని కేసీఆర్

కవిత అంటే కెసిఆర్ ఇంటిలో అంత కోపమా...



**హైదరాబాద్ జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ఇపుడు విషయం ఏమిటంటే బుధవారం కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. అధినేతను కలుసుకునేందుకు పార్టీలోని కీలకనేతలంతా ఫామ్ హౌస్ కు ఉదయమే చేరుకున్నారు. అందరు నేతల్లాగే కవిత తన భర్త అనీల్ తో కలిసి ఫామ్ హౌస్ చేరుకున్నారు. మిగిలిన అందరిలాగే ఆమె హాలులో వెయిట్ చేశారు. సుమారు 10 గంటలకు కేసీఆర్ పై అంతస్తునుండి హాలులోకి లిఫ్ట్ ద్వార దిగొచ్చారు.లిఫ్ట్ లో నుండి కేసీఆర్ బయటకు వచ్చేటప్పుడు కవిత లిఫ్ట్ కు కుడివైపు వున్న మెట్ల దగ్గరే నిలబడుతున్నారు. కింద హాలులో తనకోసం ఎవరెవరు వెయిట్ చేస్తున్నారన్న సమాచారం అధినేతకు ఉంది. అయితే లిఫ్ట్ లో నుండి బయటకు వచ్చిన కేసీఆర్ నేరుగా కనబడిన నేతలను పలకరించారు. ఒక నేత కేసీఆర్ చేతికి రక్షాబంధన్ కట్టారు. వెనుకనే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ నిలబడ్డారు. ఎదురుగా ఉన్న నేతలను పలకరించి మాట్లాడుతునే కేసీఆర్ హాలులో నుండి బయటకు వచ్చేసి కారు ఎక్కి కమిషన్ కార్యాలయం బీఆర్కే భవన్ కు చేరుకున్నారు. రక్షాబంధన్ కట్టించుకున్నారు, ఎదురుగా కనిపించిన నేతలతో మాట్లాడారు కాని పక్కనే మెట్ల దగ్గర నిలబడున్న కూతురు వైపు కేసీఆర్ కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. లిఫ్ట్ లో నుండి కేసీఆర్ బయటకు వచ్చినపుడు కవిత కూడా ఎదురుపడలేదు. మెట్ల దగ్గర వెనకే దూరంగా ఉండిపోయారు.

# చుట్టుముట్టిన పోలీసు బలగాలు



భాగ్యనగరంలో కదం తొక్కిన నేతలు...

తప్పుడు ఆరోపణలు చేసే మనోభావాలను

దెబ్బతీయకూడదు...

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్...









**రంగారెడ్డి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ నుండి బిఆర్ఎస్ సైనికులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె సప్పుడు అలాంటింది తప్పుడు ఆరోపణలు చేస్తూ మా మనోభావాలు దెబ్బతీయడం ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వానికి చెప్పడం జరుగుతుందన్నారు. కేసిఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ బాపు కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం. బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకలు, మహిళా నాయకలు, అభిమానాలు, కార్యకర్తలు ..జై తెలంగాణ. జై కెసిఆర్ .... అంటూ నినాదాలతో భాగ్యనగరాన్ని మార్మోగించారు.

## దానధర్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు

విద్యార్థులకు పలక బలపం పుస్తకాలు పంపిణీ



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** రావణాపల్లి గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గల కనకదుర్గమ్మ తల్లి ఆలయ వద్ద దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఐదేళ్లు నిండిన పలువురు చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమానికి హాజరైన చిన్నారులందరికీ పలక బలపం నోట్ పుస్తకాలను ట్రస్ట్ తరపున ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైననాడే గ్రామాలు ప్రాంతాలు బాగుపడతాయని ప్రసాద్ సూచించారు. ప్రతి ఒక్కరికి మొదటి గురువు తల్లే నని గురువు తల్లిదండ్రులు కూడా చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులను గురువును గౌరవించే పూజించిన వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని కావున ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను పాటించాలని ప్రసాద్ సూచించారు.

# జూదం స్థావరాలపై పోలీసులు దాడులు



**రొళ్ల, జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** రోళ్ల మండలంలో జూదం స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. రాబడిన సమాచారం మేరకు రొళ్ల ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి మండలంలోని జీరిగేపల్లి గ్రామ శివారులలో జూదం స్థావరంపై దాడులు చేశారు. ఈ దాడుల్లో చేసి నలుగురు జూదార్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.11,740 నగదు స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

## జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును పరమర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** ఇటీవలే అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని విశ్రాంతి తీసుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్యం, క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.. త్వరగా కోలుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పెన్సిల్వార్ శ్రీకాంత్, బొడ్ల రాజు పాల్గొన్నారు.

# రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**క్రిష్ణగిరి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ కె నబి సాహెబ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆలం కొండ గ్రామంలో సబ్సిడీ వేరుశెనగ విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండే వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయని, ఖరీఫ్ సీజన్లో పంటలు పండించే రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ వేరుసెనగ విత్తనాలను గ్రామాల్లోని రైతులకు అందజేస్తున్నదన్నారు. 2025- 26 విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకంలో భాగంగా ప్రతి విద్యార్థికి 15000 నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అమలులోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కె ఈ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ బిల్లా వెంకటేశ్వర్లు, బాల శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, పలువురు టిడిపి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి



**బెల్లంపల్లి జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం ప్రతి ఒక్కరూ టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓ డా.సుధాకర్ నాయక్ అన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లిలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు.తేమడతో కూడిన దగ్గు,జ్వరం,ఛాతిలో నొప్పి, తెమడలో రక్తం పడటం లాంటి లక్షణాలు ఉన్న 55 మందికి రక్త పరీక్షలు చేసినట్లు చెప్పారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ...ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదని,సరైన మందుల వాడకంతో అదుపులో ఉంచినట్లయితే నివారించ వచ్చని తెలపారు.ప్రజలను చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.టీబీ లక్షణాలు ఉంటే ప్రభుత్వం ఉచితంగా మందులు,నగదు సాయం అందజేస్తుందన్నారు.జిల్లాను టీబీ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుటకు అందరు సహకరించాలనీ వారు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, డాక్టర్స్ శిరీష,రామకృష్ణ,సహన ఐతే,సౌజన్య తదితరులు పాల్గొన్నారు...

# మీదివేముల గ్రామంలోని బోయ రమేష్ నాయుడు హత్య కేసులోని ముద్దాయిలు అరెస్టు

కర్నూలు ఇంచార్జి డిఎస్పి కె . శ్రీనివాసాచారి.

కర్నూల్ రూరల్ సర్కిల్ ఆఫీస్ లో వివరాలు వెల్లడించిన...

కర్నూల్ ఇంచార్జి డిఎస్పి.

నలుగురు అరెస్టు, ఒక బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.






**కర్నూల్ జిల్లా జూన్ 11 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా ఓర్వకల్లు పోలీసు స్టేషన్ పరిధిలో మీదివేముల గ్రామస్తుడు బోయ రమేష్ నాయుడు, వయసు 48 సం.లు, %ం/శీ% లేట్ లక్ష్మన్న ను 05.06.2025 వ తేదినాడు రాత్రి సుమారు 9.40 గంటల సమయంలో నన్నూరు గ్రామం నుండి మీదివేముల గ్రామానికి తన హెూండా ఆక్టివా మోటార్ సైకిల్ పైన వెళుతూ ఉండగా దారిలో రచన గ్రీన్ టౌన్-1 వెంచర్ ఎదురుగా అతన్ని అడ్డుకొని బీరు సీసాలతో కొట్టి పక్కన ఉన్న పొలంలో పడేసి పెద్ద బండ రాళ్ళతో తల పైన కొట్టి హత్య చేసినారు అతని భార్య బోయ లక్ష్మి దేవి ఇచ్చిన ఫిర్యాదు పైన 06.06.2025 వ తేదినాడు ఓర్వకల్లు పోలీసు స్టేషన్ యందు %FIR No: 116/2025 u/sec. 103 (1), 126 (2) 351 (3) తీ/ష 3 (5) దీచీూ% గా మీదివేముల గ్రామస్తులు 1) మేడం రామాంజనేయులు, 2) మేడం తిరుపాలు, 3) బోయ బుగ్గరాముడు %ం/శీ% వెంగన్న, 4) మేడం నాయుడు తిరుపాలు, 5) మేడం రాజు, ఆంజనేయులు, 6) మేడం శ్రీనివాసులు %ం/శీ% నాగన్న ల పైన కేసు నమోదు చేయడం జరిగినది. కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, IPS గారి ఆదేశములతో కర్నూలు ఇంచార్జ్ %ాణూూ% శ్రీనివాసాచారి గారి ఆద్వర్యంలో కర్నూలు రూరల్ సర్కిల్ %జ× వీ%.చంద్రబాబు నాయుడు గారు సాంకేతిక పరిజ్ఞానం మరియు %జజ% కెమెరాలను ఆధారంగా చేసుకొని విచారణ చేసి పరారీలో ఉన్న ముద్దాయిల గురించి రాబడిన సమాచారంతో సి.ఐ. గారు, ఓర్వకల్లు యస్.ఐ. యు.సునిల్ కుమార్ గారు సిబ్బందితో కలసి వెళ్ళి ఈ రోజు అనగా 11.06.2025 వ తేదినాడు మధ్యాహ్నం 1 గంటకు ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామం శివారులో కొత్త మిద్దె బావి వద్ద ముద్దాయిలు (1) మేడం రామాంజనేయులు, వయసు 37 సం!!లు, తండ్రి లేట్ వెంకట రాముడు (%ూ%1). (2) మేడం తిరుపాలు, వయసు 65 సం!!లు, %ం/శీ% లేట్ మేడం నాగన్న, (%ూ%2). (3) మేడం శ్రీనివాసులు ఏ శ్రీను, వయసు 50 సం!!లు, %ం/శీ% లేట్ మేడమ్ నాగన్న (%ూ%-6), మేడమ్ రామకృష్ణ ఏ ఎర్రోడు , వయసు 23 సం!!లు, %ం/శీ% మేడమ్ శ్రీనివాసులు ఏ శ్రీను, (%ూ%7) అందరిదీ మీదివేముల గ్రామము, ఓర్వకల్లు మండలము లను అరెస్టు చేసినారు. మేడం రామాంజనేయులు తనకు రాజకీయంగా బోయ రమేష్ నాయుడు అడ్డం వస్తున్నాడు అని, తమ బందువులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములు %ూా××జ% వారు తీసుకొనగా దానికి డబ్బులు రాకుండా అడ్డుపడినారు అని కోపంతో తన స్వంత చిన్నాయన లు అయిన మేడం తిరుపాలు, మేడం శ్రీనివాసులు మరియు శ్రీనివాసులు చిన్న కొడుకు మేడం రామక్రిష్ణ ల సహకారంతో ఒంటరిగా వస్తున్న రమేష్ నాయుడిని అడ్డుకొని, బీరు సీసా తో ముఖం పైన కొట్టి, తరువాత పొలం గట్టున ఉన్న పెద్ద బండ రాళ్ళతో రామాంజనేయులు మరియు రామక్రిష్ణ లు కొట్టి చంపినాము అని, తిరుపాలు శ్రీనివాసులు రోడ్డు పైన నిలబడి వారికి కాపలాగా ఉన్నారు అని తమ నేరము ఒప్పుకొన్నారు. గతంలో కూడా మేడం రామాంజనేయులు 2015 లో మృతుడు రమేష్ నాయుడి పైన దాడి చేసినాడు ఆ కేసులో వారు రాజీ కావడం జరిగినది. మేడం తిరుపాలు 1994 లో జరిగిన రాముడు హత్య కేసులో %ూ%-8 ముద్దాయి అని హైకోర్టు అతనికి జీవిత ఖైదు విదించడంతో 2001 నుండి 2009 వరకు జైలు శిక్ష అనుభవించి క్షమాభిక్ష పైన విడుదలైనాడు. రమేష్ నాయుడి హత్య కేసులో మిగిలిన ముద్దాయిల పాత్ర గురించి కూలంకశంగా విచారించి వారి పైన చట్ట ప్రకారం తగిన చర్య తీసుకొనబడును. ఈ కేసును త్వరితగతిన విచారణ చేసి ముద్దాయిలను అరెస్టు చేసిన %జ× వీ%.చంద్రబాబు నాయుడు గారిని, ఓర్వకల్లు %ూ× ఖ%.సునీల్ కుమార్ మరియు వారి సిబ్బంది %ఎజ% జి.ప్రతాప్ కుమార్, %=%.సుబ్బరాయుడు, %ూజ%లు %ూ%.కిరణ్, %హా%.సమీర్, %ఖ%.రవీంద్ర సింగ్ లను కర్నూలు ఇంచార్జ్ %ాణూూ% శ్రీనివాసాచారి గారు అభినందించినారు.

## కన్నప్ప న్యూ ట్రెండ్.. . 'శ్రీకాళహస్తి'లో విష్ణు కుమార్తెల స్పెషల్ సాంగ్




ఈ పాటకు మ్యూజిక్ డైరెక్టర్ స్టీఫెన్ దేవస్సీ స్వరాలు సమకూర్చారు. ఈ పాట వినగానే భక్తి, శ్రద్ధ, భావోద్వేగాలు అలుముకుంటాయి. మంచు విష్ణు మంచు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారీ మైథలాజికల్ మూవీ 'కన్నప్ప' ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాతో తన కలను సాకారం చేసుకుంటున్న విష్ణు, ప్రమోషన్ విషయంలోనూ తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. ఇటీవల అమెరికాలో ప్రత్యేక టూర్ చేసి అక్కడి ప్రేక్షకులకు 'కన్నప్ప' విశిష్టతను వివరించిన విష్ణు, ఇప్పుడు మరోసారి అందరి దృష్టిని ఆకర్షించేలా చేశారు. మే 28న కాశీ విశ్వనాథ ఆలయంలో 'కన్నప్ప' చిత్రం నుంచి వచ్చిన స్పెషల్ సాంగ్ 'శ్రీ కాళ హస్తి'ను ఆవిష్కరించారు. ఈ పాటను విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత మోహన్ బాబు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, రచయితలు తోట ప్రసాద్, ఆకుల శివ, అర్పిత్ రాంకా తదితరులు పాల్గొన్నారు. కాశీలోని పవిత్ర ఆలయంలో ఈ పాటను విడుదల చేయడం వల్లే దానికొక ప్రత్యేకత వచ్చిందనే చెప్పాలి. ఈ పాటకు మ్యూజిక్ డైరెక్టర్ స్టీఫెన్ దేవస్సీ స్వరాలు సమకూర్చారు. ఈ పాట వినగానే భక్తి, శ్రద్ధ, భావోద్వేగాలు అలుముకుంటాయి. ప్రముఖ కవి సుద్దాల అశోక్ తేజ రాసిన ఈ సాహిత్యం శ్రీ కాళహస్తి దేవాలయం యొక్క పౌరాణిక, ఆధ్యాత్మిక నేపథ్యాన్ని ఎంతో అందంగా వివరించింది. ఈ పాట కేవలం ఒక లిరికల్ సాంగ్ కాదు, ఓ ఆధ్యాత్మిక అనుభూతి అని అభిమానులు అంటున్నారు. అరియానా, వివియానా ఆలపన మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి స్వరాల్లో వచ్చే పవిత్రత, అమాయకత పాటకు మరింత బలం చేకూర్చింది. చిన్నవయసులోనే ఇలా ఓ మైథలాజికల్ మూవీ కోసం గానం చేయడం అరుదైన అవకాశం. పాట చిత్రీకరణలోనూ చాలా శ్రద్ధ పెట్టారు. అందమైన విజువల్స్‌తో కూడిన లిరికల్ వీడియో అందర్నీ ఆకట్టుకునేలా ఉంది. ఈ పాటను కాశీలో విడుదల చేయడమవల్ల భక్తులంతా దీన్ని ఆధ్యాత్మిక పంథాలో స్వీకరిస్తున్నారు. 'శ్రీ కాళ హస్తి' ఆలయ విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ పాట రూపొందించారని సినిమా బృందం పేర్కొంది. ఇలా సినిమాకు సంబంధించి ప్రతీ ప్రమోషన్ యాక్టివిటీని ఒక ఆధ్యాత్మిక ఉత్సవంగా మార్చుతున్న విష్ణు మంచు ఎక్కడైనా పాజిటివ్ వైబ్స్ సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. 'కన్నప్ప' చిత్రానికి సంగీతంగా, విజువల్‌గా, ఆధ్యాత్మికంగా ఓ కొత్త కోణాన్ని చూపించే ఈ పాట, భవిష్యత్ తరాలకు శ్రీ కాళ హస్తి ఆలయం విశిష్టతను గుర్తు చేస్తూ నిలిచిపోతుందని విశ్వసిస్తున్నారు.

## 'మిరాయ్' టీజర్.. గూస్ బంప్స్ పక్కా..




హనుమాన్ మూవీతో టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా ఎలాంటి గుర్తింపు సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. హనుమాన్ మూవీతో టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా ఎలాంటి గుర్తింపు సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సూపర్ యోధగా సినిమాలో కనిపించనున్నారు. అయితే అనౌన్స్మెంట్ నుంచే మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్ మూవీలో రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తున్నారు. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన విడుదల కానున్న మిరాయ్ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ మంచి హోప్స్ పెట్టుకున్నారు. 'శ్రీకాళహస్తి'లో విష్ణు కుమార్తెల స్పెషల్ సాంగ్ ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ లు సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. తాజాగా మోస్ట్ అవైటెడ్ టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. జరబోయేది మారణహోమం.. శిథిలం కాబోతుంది అశోకుడి ఆశయం.. కలియుగంలో పుట్టిన ఏ శక్తి దీన్ని ఆపలేదు అంటూ జయరాం డైలాగ్ తో టీజర్ గ్రాండ్ గా మొదలైంద్రది. ఆ తర్వాత మంచు మనోజ్ ఎంట్రీ ఇచ్చారు. ఇట్స్ మై టర్న్ అంటూ ఆసక్తి రేపారు. శ్రియ కీలక పాత్రలో కనిపించారు. ఇంతలో యోధగా తేజ.. తొమ్మిది పుస్తకాలు.. 100 ప్రశ్నలు.. ఒక స్టిక్.. బిగ్ అడ్వెంచర్ అంటూ టీజర్ ను మరో రేంజ్ లోకి తీసుకెళ్లారు. ఓవరాల్ గా టీజర్.. గూస్ బంప్స్ తెప్పిస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఏదేమైనా మిరాయ్ టీజర్ మాత్రం ఊహించని రతిలో ఉంది. మంచు మనోజ్, తేజ సజ్జా నటన అదిరిపోయింది. గౌర హరి అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అయితే వేరే లెవెల్. టీజర్ లోని విజువల్స్ అయితే హాలీవుడ్ మూవీని తలపించినట్లు ఉన్నాయి. చివర్లో రాముని రాకపై చూపించిన విజువల్ ఊహించని రీతిలో ఉందనే చెప్పాలి. ముఖ్యంగా నిర్మాతల రిచ్ వాల్యూస్ క్లియర్ గా కనిపిస్తున్నాయి. అద్భుతంగా ఉన్నాయి. మంచు మనోజ్, తేజ సజ్జా యాక్షన్ సీన్స్ లో ఎక్కడా అస్సలు కాంప్రమైజ్ అయినట్లు లేదు. ప్రతీ విషయంలో డైరెక్టర్ జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. రితికా నాయక్ స్క్రీన్ ప్రెజెన్స్ కూడా బాగుంది. అలా టీజర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటూ.. మెప్పిస్తూ.. దూసుకుపోతోంది. మూవీ బ్లాక్ బస్టర్ అనే నమ్మకం క్రియేట్ చేస్తోంది.

## పెద్దిలో ఐటమ్ సాంగ్ ఆయనకు సాహసమే!




టాలీవుడ్ స్టార్ హీరోతో ఓ కమర్శియల్ సినిమా అంటే అందులో కచ్చితంగా ఐటం సాంగ్ ఉండాల్సిందే. ఒకవేళ స్టోరీ డిమాండ్ చేయకపోయినా? తప్పక ఇరికించాల్సిందే. ఎందుకంటే ఇది ఫ్యాన్స్ డిమాండ్. ఎంతో కాలంగా వస్తోన్న తెలుగు సినిమా అనవాయితీ కూడా. అందులోనూ రామ్ చరణ్ లాంటి స్టార్ తో తప్పనిసరిగా ఐటం పాట ఉండాల్సిందే. ప్రస్తుతం చరణ్ తో బుచ్చిబాబు పెద్ది అనే చిత్రాన్ని తెర కెక్కిస్తున్న సంగతి తెలిసిందే.టైటిల్ తోనే ఇది మాస్ సినిమాగా తేలిపోయింది. పాన్ ఇండియా చిత్రంగా రిలీజ్ చేస్తున్నా కంటెంట్ చూస్తుంటే? రీజనల్ గానే ఎక్కువగా హైలైట్ అవుతుంది. చరణ్ ఇమేజ్ ని బేస్ చేసుకుని రాసిన కథలా ఉంది. ఇలాంటి సినిమాలో తప్పక ఐటం సాంగ్ ఉండాల్సిందే. మరి బుచ్చిబాబు ఆ ఛాన్స్ తీసుకుం టున్నాడా? లేదా? అన్నది చూడాలి. అయితే ఐటం పాట ఉంటే గనుక రెహమాన్ కు ఇది పెద్ద సవాల్ అవుతుంది.సంగీతం లో రెహమాన్ ఓ బ్రాండ్. అద్భుతమైన పాటలు...గొప్ప ఆర్ ఆర్ ఇస్తారు. ఆ పరంగా చూడాల్సిన పనిలేదు. అందుకే ఏరికోరి మరీ బుచ్చిబాబు కోట్ల రూపాయల పారితోషికం ఇచ్చి మరీ రంగంలోకి దించారు. కానీ రెహమాన్ ఐటం సాంగ్ కంపోజ్ చేస్తే ఎలా ఉంటుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. రెహమాన్ ఇప్పటికే ఎన్నో సినిమాలకు సంగీతం అందించారు. ఎన్నో క్లాసిక్ హిట్స్ ఇచ్చారు.మరెన్నో రొమాంటిక్ బాణీలు సమకూర్చారు. సంగీతంతో ప్రపంచాన్నే మైమరిపించారు. మరి అలాంటి లెజెండ్ తెలుగు సినిమాకు ఐటం సాంగ్ ఇస్తే ఎలా ఉంటుంది? అన్నదే చర్చగా మారింది. ఎందుకంటే ఐటం పాటలంటే థమన్, దేవి శ్రీ ప్రసాద్ లాంటి వారిక్కడ మాస్టర్స్ లా మారిపోయారు. వాళ్లను తల దన్నేలా రెహమాన్ ఐటం సాంగ్ ఇవ్వగలరా? అన్నది చూడాలి.



## క్రేజీ ప్రాజెక్ట్ దక్కించుకున్న డ్రాగన్ బ్యూటీ



ఈ ఏడాది ఆరంభంలో 'డ్రాగన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ఈ ఏడాది ఆరంభంలో 'డ్రాగన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్రాగన్ సినిమా సూపర్ హిట్‌గా నిలవడంతో కయాదు లోహర్ ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. అంతకు ముందు తెలుగులో అల్లూరి అనే సినిమాలో నటించిన ఈ అమ్మడికి అంతగా గుర్తింపు దక్కలేదు. కానీ డ్రాగన్ సినిమాతో తెలుగులోనూ ఈమెకు మంచి పాపులారిటీ దక్కడం మాత్రమే కాకుండా టాలీవుడ్ నుంచి పిలుపు అందింది అనే వార్తలు వస్తున్నాయి. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. అతి త్వరలోనే ఆ తెలుగు సినిమాలు ఏంటి అనే విషయంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం తమిళ్‌లో రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు తాజాగా మలయాళ సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ఐయామ్ గేమ్ అనే సినిమాలో కయాదుకు ఛాన్స్ దక్కిందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. మలయాళ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా దుల్కర్ సల్మాన్‌కి అన్ని భాషల్లోనూ అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఈయన చేసిన ప్రతి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే దుల్కర్ సల్మాన్ మలయాళంలో సినిమా చేస్తూ ఉన్నా కూడా తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. అలాంటి క్రేజీ స్టార్ సినిమాలో కయాదు నటించడం వల్ల కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ప్రస్తుతం కయాదు చేస్తున్న సినిమాల్లో అన్నింటి కంటే దుల్కర్‌తో చేయబోతున్న సినిమా ఆమెకు స్టార్‌డం తెచ్చి పెడుతుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. డ్రాగన్ సినిమాతో వచ్చిన పాపులారిటీని సద్వినియోగం చేసుకుంటూ ఉన్న కయాదు లోహర్ తక్కువ సమయంలోనే పాపులర్ స్టార్స్ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుంది. ముందు ముందు కూడా కయాదు లోహర్ సూపర్ హిట్ సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఐయామ్ గేమ్ సినిమాలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించడం మాత్రమే కాకుండా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నాడు. దాంతో సినిమాపై ఆయనకు ఉన్న నమ్మకం ఏంటో అర్థం చేసుకోవచ్చు. 2021లో ముగిల్పేట అనే కన్నడ సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయిన కయాదు లోహర్ మొదటి సినిమాతో ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. 2022లో ఈ అమ్మడు మలయాళంలో ఒక సినిమా, తెలుగులో ఒక సినిమా చేసింది. సౌత్‌లోనే కాకుండా ఈ అమ్మడు మరాఠి సినిమాలో కూడా నటించింది. ప్రస్తుతం తమిళ్, మళయాల సినిమాల్లో నటిస్తున్న ఈ అమ్మడు వచ్చే ఏడాదిలో తెలుగు ప్రేక్షకుల ముందుకు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. త్వరలో ఈమె తమిళ్‌లో నటిస్తున్న ఇదయం మురళి సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## బాలీవుడ్ లో ఫుల్ లెంగ్త్ రోల్ చేయాలనుంది




చైనీస్ సూపర్‌హిట్ ఫ్రాంచైజ్ సినిమా కరాటే కిడ్ నుంచి ఆరో భాగం కరాటే కిడ్ లెజెండ్స్ రిలీజ్ కు రెడీ అయింది. జొనథన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో జాకీ చాన్, బెన్ వాంగ్, రాల్ఫ్ మాకియో, జోషువా జాక్సన్, సేడీ స్టాన్లీ లాంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మే 30న ఈ సినిమా రిలీజ్ కానుండగా ఈ సినిమాకు బాలీవుడ్ లో స్టార్ హీరో అజయ్ దేవగణ్, అతని కొడుకు యుగ్ దేవగణ్ డబ్బింగ్ చెప్పారు.కరాటే కిడ్ లెజెండ్స్ సినిమాతోనే అజయ్ దేవగణ్ కొడుకు సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నాడు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా జాకీ చాన్, బెన్ వాంగ్‌తో కలిసి అజయ్, యుగ్ ఆన్ లైన్ లో మాట్లాడి ఓ స్పెషల్ చిట్ చాట్ చేశారు. ఈ ఇంటర్వ్యూలో అజయ్ దేవగణ్ తన తండ్రి గురించి, జాకీ చాన్ గురువు మిస్టర్ మియాగీ గురించి మాట్లాడాడు.ఇప్పుడు యాక్షన్ సీన్స్ చాలా సులభంగా మారాయని, గతంలో లాగా కష్టం కాదని చెప్పాడు. కేబుల్స్ వాడి గ్రాఫిక్స్ లేకుండా చేసే రోజుల్లో యాక్షన్ సీన్స్ చేయడం ఎంతో కష్టంగా ఉండేదని, ఇప్పుడు టెక్నాలజీ వల్ల పని చాలా తేలికైందని, కానీ ఎప్పుడైనా సరే హార్డ్ వర్క్ కు మాత్రం ఎప్పుడూ ప్రత్యామ్నాయం ఉండదని ఆయన చెప్పాడు. ఈ సందర్భంగా యుగ్ దేవగణ్ మాట్లాడుతూ తన తండ్రి లేనిదే తాను లేనని చెప్పాడు.అదే ఇంటర్వ్యూలో జాకీ చాన్ మాట్లాడుతూ బాలీవుడ్ పై ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ డ్యాన్సులు చూసినప్పుడల్లా తాను ఆశ్చర్యపోతానని, అంతటి గ్రేస్, టైమింగ్ తానెక్కడా చూడలేదన్నారు. ఓసారి తనకు ఫుల్ డ్యాన్స్ సీక్వెన్స్ చేయాలనిపించిందని, తాను డ్యాన్స్ ను యాక్షన్ గా చూస్తానని ఆయన అన్నారు. ఇదే సందర్భంగా తనకు బాలీవుడ్ లో ఓ ఫుల్ లెంగ్త్ రోల్ చేయాలని ఉన్నట్టు కూడా ఆయన చెప్పారు. దీంతో జాకీచాన్ బాలీవుడ్ సినిమా చేస్తారనే వార్త నెట్టింట వైరలవుతోంది

## దీపికా రిజెక్ట్ చేసిన సినిమాలివే



అయితే దీపిక చేయలేక నో చెప్పిన సినిమాల లిస్ట్ కాస్త పెద్దగానే ఉంది. మరి లిస్ట్ ఏంటి? వాటిలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాలేంటన్నది చూద్దాం. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో తెరకెక్కనున్న భారీ బడ్జెట్ సినిమా స్పిరిట్. అనౌన్స్‌మెంట్ తోనే భారీ అంచనాలు సాధించిన ఈ సినిమా ఎప్పుడెప్పుడు సెట్స్ పైకి వెళ్తుందా అని డార్లింగ్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ తర్వాత కొన్ని కారణాల వల్ల ఆమె ప్రాజెక్టు నుంచి తప్పుకుందని కొందరంటుంటే, మరికొందరు కావాలనే దీపికాను స్పిరిట్ నుంచి తప్పించారని అన్నారు. కారణాలేవైనా సరే దీపికా మాత్రం స్పిరిట్ లో నటించడం లేదు. సందీప్ రెడ్డి దర్శకత్వంలో ప్రభాస్ పక్కన దీపికా నటిస్తే బావుంటుందని ఆయన ఫ్యాన్స్ ఎంతో ఆశపడ్డారు కానీ ఆ ఛాన్స్ ను దీపికా మిస్ చేసుకుంది. అయితే దీపికా ఇన్నేళ్ల తన కెరీర్లో వివిధ కారణాలతో కొన్ని సినిమాలను మిస్ చేసుకుంది. అలా అమ్మడు మిస్ చేసుకున్న సినిమాల్లో కొన్ని సినిమాలు సూపర్ హిట్లు కాగా మరికొన్ని యావరేజ్ గా నిలిచాయి. అయితే దీపిక చేయలేక నో చెప్పిన సినిమాల లిస్ట్ కాస్త పెద్దగానే ఉంది. మరి లిస్ట్ ఏంటి? వాటిలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాలేంటన్నది చూద్దాం. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 2022లో తెరకెక్కిన గుంగూబాయి కథియావాడి సినిమా ఆఫర్ ముందుగా దీపికాకే వచ్చిందట. కానీ అప్పుడు కొన్ని కారణాల వల్ల దీపికా ఆ సినిమాను చేయలేకపోయింది. దీంతో ఆ ఛాన్స్ అలియా భట్ కు వెళ్లింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559